# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 16-8-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైన దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 12 పేజీలు:6 వెల: రూ.1/-


# ప్రగతి భవన్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన సీఎం కేసీఆర్



హైదరాబాద్, ఆగష్టు 15: స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా 76వ స్వాతంత్ర్య దినోత్సవాన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతి భవన్‌లో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారితో పాటు పలువురు నాయకులు ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రగతి భవన్‌లో జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం సీఎం కేసీఆర్ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌కు చేరుకున్నారు. అక్కడ అమర జవానుల స్మృతి చిహ్నం వద్ద కేసీఆర్ నివాళులర్పించారు. స్వతంత్ర భారత స్వర్ణోత్సవ వేళ.. భారత స్వాతంత్ర్యోద్యమ అమర వీరుల త్యాగాలను కేసీఆర్ స్మరించుకున్నారు.

## స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ఖమ్మం, ఆగష్టు 15: (నేటినిజం ప్రతినిధి): నగరంలోని స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో స్మార్ట్ కిడ్జ్ పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం వివిధ కార్యక్రమాల నిర్వహణ జరిగింది. విద్యార్థులు వివిధ రకాల వేషాధారణలతో అలరించారు. 75 సంవత్సరాల స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న చిన్నారులకు బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ, మహనీయుల కలలను సహకారం చేసుకోవాలని, స్వాతంత్ర సమరయోధులు చూపిన మార్గాలను, వారి త్యాగాలను మరువలేమని వారు చూపిన బాటలో నడవాల్సిన అవసరం ఉందని, విద్యార్థులందరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ ఎల్వీ-డీ1 విఫలంపై స్పందించిన -షార్ డైరెక్టర్ రాజ రాజన్

న్యూఢిల్లీ, ఆగష్టు 15: సెన్సర్ సమస్య తలెత్తడం వల్లే ఎస్ ఎస్ ఎల్వీ-డీ1 నిర్దిష్ట కక్ష్యలోకి ఉపగ్రహాలను ప్రవేశపెట్టలేకపోయిందని తెలిపారు షార్ డైరెక్టర్ రాజ రాజన్. 2023 ఫిబ్రవరి-జులై మధ్యలో జీఎస్ఎల్వీ మార్క్-3 ద్వారా చంద్రయాన్ ప్రయోగం ఉంటుందన్నారు. 4 నెలల్లో 4 ప్రయోగాలు లక్ష్యంగా ఇస్రో పనిచేస్తోందని తెలిపారు. శ్రీహరికోటలోని షార్ నుంచి ప్రయోగించిన ఎస్ఎస్ఎల్వీ-డీ1 ప్రయోగం విఫలమైన సంగతి తెలిసిందే. దీనిపై షార్ డైరెక్టర్ రాజరాజన్ స్పందించారు. ఎస్ ఎస్ ఎల్వీ-డీ1 ప్రయోగం విఫలమవ్వడంలో లోపాన్ని ఇస్రో శాస్త్రవేత్తలు గుర్తించారన్నారు. సెప్టెంబరు, అక్టోబరులో జీఎస్ఎల్వీ మార్క్-3 ద్వారా గగన్ యాన్ ప్రయోగం చేపట్టబోతున్నామన్నారు. గగన్ యాన్ లో తొలుత మానవరహిత ప్రయోగాలు జరిపిన తర్వాతే పూర్తిస్థాయి ప్రయోగం ఉంటుందన్నారు. గగన్ యాన్ ప్రయోగానికి ఇంకా 4 ప్రధాన గ్రౌండ్ టెస్టులు జరపాల్సి ఉందని చెప్పారు.

## గవర్నర్ తేనీటి విందు- హాజరైన జగన్, చంద్రబాబు

అమరావతి, ఆగష్టు 15: ఏపీ రాజ్ భవన్ లో గవర్నర్ బిశ్వభూషణ్ ఇచ్చిన తేనీటి విందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడులు హాజరయ్యారు. అధికార, ప్రతిపక్ష నేతలు ఒకే వేదికపైకి రావడంతో ఆసక్తి నెలకొంది. చాలా రోజుల తర్వాత ఒకే కార్యక్రమంలో సీఎం జగన్, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. చంద్రబాబు వెంట కేశినేని నాని, అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. హైకోర్టు సీజే ప్రశాంత్ కుమార్ మిశ్రా హాజరయ్యారు.

## భారత్‌కు గ్రీటింగ్స్ తెలిపిన వ్లాదిమిర్ పుతిన్

న్యూఢిల్లీ, ఆగష్టు 15: భారత్ 76వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఇవాళ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కంగ్రాట్స్ తెలిపారు. రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీని ఉద్దేశిస్తూ ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. భారత్, రష్యా మధ్య బంధం ప్రత్యేకమైందని, తమ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఆర్థిక, సామాజిక, సాంకేతిక రంగాల్లో భారత్ ఎంతో అభివృద్ధి సాధించిందని, ప్రపంచ స్థాయిలో భారత్ నిలిచిందని, అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించడంలో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని పుతిన్ తెలిపారు.

### చరిత్రలో నేటినిజం

నేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజం నేటినిజంనేటినిజం



కం॥ ధీమతియై శ్రీ కాకుళ
సీమలన భవంక్తి చేయు.సేవలనొసగన్
కామనల పరంపరలను
దామురు సర్దారు గౌతులచ్చన్న కిదెన్ !!

(ఆగష్టు 16 సర్దార్ గౌతులచ్చన్న జయంతి...)

-రాధశ్రీ
సెల్:9494481210



నేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజం నేటినిజంనేటినిజం నేటినిజం నేటినిజంనేటినిజం

# తెలంగాణ త్రివర్ణ శోభితంగా విలసిల్లుతోంది : సీఎం కేసీఆర్







హైదరాబాద్, ఆగష్టు 15: స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ఇవాళ తెలంగాణ రాష్ట్రం త్రివర్ణ శోభితంగా విలసిల్లుతోందని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. గోల్కొండ కోటపై జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం సీఎం కేసీఆర్ ప్రసంగించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు పూర్తవుతున్న సందర్భం ఇది. ఈ చారిత్రక సంబంధాన్ని పురస్కరించుకొని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని ప్రభుత్వం పిలుపునిచ్చింది. ప్రతి ఇంటికి జాతీయ జెండాలను ఉచితంగా పంపిణీ చేసింది. ప్రతి ఇంటిపై జాతీయ జెండాలను ఎగురవేయడంతో యావత్ తెలంగాణ త్రివర్ణ శోభితంతో మురిసి మెరిసిపోతోంది. దేశభక్తిని చాటే అనేక కార్యక్రమాలను జరుపుకుంటున్నాం. వేలాది మంది స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలు అర్పించి వెలుగును చాటారు. మహానీయుల త్యాగాల వల్లే స్వాతంత్ర్య ఫలాలు అనుభవిస్తున్నామని చెప్పారు. ప్రతి భారతీయుడి హృదయం ఉప్పొంగే సమయమిది అని తెలిపారు.

### సీఎం కేసీఆర్ స్పీచ్..

వజ్రోత్సవ సందర్భంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఉత్సాహంగా, ఉత్తేజంగా జరుపుకుంటున్న తెలంగాణ ప్రజలకూ, యావత్ భారతజాతికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రతి భారతీయుని హృదయం ఉప్పొంగిపోయే విశిష్ట సందర్భమిది.రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యం అంతరించి, భారతదేశ స్వేచ్ఛకూ, సార్వభౌమాధికారానికీ ప్రతీకగా త్రివర్ణపతాకం ఆవిష్కృతమై నేటితో 75 సంవత్సరాలు పూర్తవుతున్నాయి.

### మహానీయుల త్యాగాలు స్మరించుకోవటం మనందరి భాద్యత..

ఈ చారిత్రిక సందర్భాన్ని పురస్కరించుకొని, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేయాలని రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చింది. అంతేకాక ంండా 1 కోటి 20 లక్షల జెండాలను ప్రభుత్వమే మన తెలంగాణ కార్మికుల చేతులతోనే తయారు చేయించి ఇంటింటికీ ఉచితంగా అందజేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపునకు ప్రతిస్పందించిన తెలంగాణ ప్రజానీకం ప్రతి ఇంటిపై జాతీయ పతాకాలను ఎగరేయటంతో నేడు యావత్ తెలంగాణ రాష్ట్రం త్రివర్ణశోభితమై మెరిసి మురిసి పోతున్నది. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా దేశం స్వేచ్ఛా వాయువులను పీల్చుకోవడం కోసం తమ ప్రాణాలను ధారపోసిన మహానీయుల త్యాగాలను ఘనంగా స్మరించుకోవటం మనందరి బాధ్యత. భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రనీ, ఆదర్శాలనీ, విలువలనీ నేటితరానికి సవివరంగా తెలియజేయాలనే సత్సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం పదిహేను రోజుల పాటు భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలను సమున్నతంగా నిర్వహిస్తున్నది. ఆగస్టు 8వ తేదీన ఉత్సవాల ఉద్ఘాటనను ఉత్తేజపూరితంగా జరుపుకున్నాం. ఈనెల 22వ తేదీవరకు దేశభక్తిని చాటే అనేక కార్యక్రమాలను రాష్ట్రమంతటా జరుపుకుంటున్నాం.

### మహానుభావుల సేవలు చిరస్మరణీయాలు..

1857 సిపాయిల తిరుగుబాటు సందర్భంలో వీరోచితంగా పోరాడిన ఝాన్సీలక్ష్మీబాయి మొదలుకొని వేలాది మంది స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలర్పించి స్వాతంత్ర్య జ్యోతిని వెలిగించారు. స్వాతంత్ర్యం నా జన్మహక్కని చాటిన లోకమాన్య బాలగంగాధర తిలక్, శాంతి, అహింసలతో స్వాతంత్ర్య పోరాటాన్ని శిఖరాగ్రానికి చేర్చిన మహాత్మాగాంధీ, ఆజాద్ హింద్ ఫౌజ్ ను నడిపి సమరసేనానిగా నిలిచిన సుభాష్ చంద్రబోస్, చిరునవ్వుతో ఉరికంబమెక్కిన ధీరోదాత్తుడు భగత్ సింగ్ వంటి ఎందరో మహనీయుల త్యాగఫలం నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం. స్వాతంత్ర్య పోరాటంలోనూ, నవభారత నిర్మాణంలోనూ మహోన్నతమైన పాత్ర పోషించిన తొలిప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, తొలి హోంమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్, మహోన్నత తాత్వికుడు, సంస్కర్త, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి మహానుభావుల సేవలు చిరస్మరణీయాలు.

### తెలంగాణ వీరులది ఉజ్వలమైన పాత్ర

భారత స్వాతంత్ర్య సముపార్జన కోసం దేశమంతటా జరిగిన పోరాటంలో మన తెలంగాణ వీరులు ఉజ్వలమైన పాత్రను నిర్వహించారు. తుర్రేబాజ్ ఖాన్, రాంజీ గోండు, మౌల్వీ అలావుద్దీన్, భారత కోకిల సరోజినీ నాయుడు, సంగెం లక్ష్మీబాయి, రామానంద తీర్థ, పీవీ నర్సింహారావు మొదలైన వారు సాహసోపేతంగా చేసిన పోరాటం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. స్వాతంత్రోద్యమ సమయంలో తెలంగాణ ప్రజల పిలుపు మేరకు హైదరాబాద్ ను సందర్శించిన గాంధీజీ తెలంగాణ ప్రజల సామరస్య జీవనశైలిని గంగా జమునా తెహజీబ్ గా అభివర్ణించారు. అది మనకు గర్వకారణం అని కేసీఆర్ పేర్కొన్నారు.

# 75 ఏళ్ల భారతావనిలో తిరుగులేని విజయాలు ఎన్నో : ఏపీ సీఎం జగన్



అమరావతి, ఆగష్టు 15: స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ జెండా రెపరెపలాడింది. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండాకు సెల్యూట్ చేశారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏపీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ జెండా మనందరి ఆత్మగౌరవానికి, ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యానికి ప్రతీక అని కొనియాడారు. ఆనాడు వాదాలు, మార్గాలు వేరైనా స్వాతంత్ర్యమే లక్ష్యంగా అందరూ పోరాడారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పింగళి వెంకయ్య జాతీయ జెండా ను రూపొందించి భారతీయుల గుండెగా తీర్చిదిద్దారని అన్నారు.

మన్యం వీరుడిగా ప్రాణాలర్పించిన అల్లూరి త్యాగాన్ని స్మరించుకోవాలని కోరారు. 75 ఏళ్లలో దేశం తిరుగులేని విజయాలు సాధించిందని పేర్కొన్నారు. ప్రపంచ ఫార్మా రంగంలో ఇవాళ భారత్ అగ్రస్థానంలో ఉందని, మన దేశం దిగుమతుల నుంచి ఎగుమతులకు వేగంగా అడుగులు వేసిందని జగన్ అన్నారు. 150 దేశాలకు ఆహారధాన్యాలు ఎగుమతి చేయగలుగుతున్నామని వెల్లడించారు.

## కాషాయ పార్టీలోనూ వారసులున్నారు : ప్రధాని వ్యాఖ్యలకు విపక్షం కౌంటర్

న్యూఢిల్లీ, ఆగష్టు 15: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగంలో అవినీతి, కుటుంబ పాలనపై పోరాడాలని పిలుపు ఇవ్వడంపై కాంగ్రెస్ సహా విపక్షాలు దీటుగా స్పందించాయి. బీజేపీలోనూ పెద్దసంఖ్యలో వారసులున్నారని, ప్రజా తీర్పును పొందాల్సి ఉండటంతో ఎన్నికల రాజకీయాల్లో బంధుప్రీతి పనిచేయదని పేర్కొన్నాయి. ఒక కుటుంబంపై కేంద్రం పోరాడుతోందని కాంగ్రెస్ నేత అల్కా లంబా మోదీ సర్కార్‌పై విరుచుకుపడ్డారు. ధరల పెరుగుదల నిరుద్యోగంపై పోరాడుతున్న ఓ కుటుంబంపై కేంద్ర ప్రభుత్వం పోరాడుతున్నదని ఆమె ట్వీట్ చేశారు. 130 కోట్ల కుటుంబాలతో కలిసి ధరల మంట, నిరుద్యోగంపై ఆ కుటుంబం పోరాడుతున్నదని గుర్తుచేశారు. చివరిగా 130 కోట్ల కుటుంబసభ్యులు ఈ పోరాటంలో విజయం సాధిస్తారని వ్యాఖ్యానించారు.ప్రధాని మోదీ చేసిన బంధుగణం వ్యాఖ్యలపై టీఎంసీ ఎంపీ సౌగత రాయ్ స్పందిస్తూ బీజేపీ నేత జ్యోతిరాదిత్య సింధియాకు రాజకీయ నేపథ్యం ఉందని, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కుమారుడు ఎమ్మెల్యేగా ఉన్నారని, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కుమారుడు శక్తివంతమైన పదవిలో ఉన్నారని చెప్పారు.

## ఆబిడ్స్‌లో జాతీయగీతాలాపనలో పాల్గొననున్న సీఎం కేసీఆర్

హైదరాబాద్, ఆగష్టు 15: దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంలో తెలంగాణ ప్రభుత్వం స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నది. ఈ నెల 8న వేడుకలు ప్రారంభం కాగా.. 22 వరకు కొనసాగనున్నాయి. వజ్రోత్సవాల్లో రోజుకో కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా.. ఈ నెల 16న సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం జరుగనున్నది. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం 11.30గంటలకు రాష్ట్రవ్యాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

హైదరాబాద్ ఆబిడ్స్ జీపీవో సర్కిల్‌లో జరిగే జాతీయ గీతాలాపనలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పాల్గొనున్నారు. ఈ మేరకు ఆబిడ్స్, నెక్లెస్ రోడ్డు వద్ద ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సామూహిక జాతీయ గీతాలాపనలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని కోరారు. ప్రభుత్వ ఆఫీసులు, ప్రైవేట్ ఆఫీసులు, సంస్థలు, బ్యాంకులు, విద్యా సంస్థలు, మాల్స్, సినిమా థియేటర్లు ఇలా ప్రతిచోటా ఎక్కడివారక్కడ సామూహిక జాతీయ గీతాన్ని ఆలపించాలని కోరారు.



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసిన ముఠా జై సింహ మరియు కార్యకర్తలు.

## ఖమ్మం రూరల్ మండలంలో ఆగష్టు 16 వరకు 144 సెక్షన్ అమలు: పోలీస్ కమిషనర్

**- ఆగష్టు 16 వరకు ఖమ్మం రూరల్ మండలంలో 144 సెక్షన్ అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు**

ఖమ్మం, ఆగష్టు 15 (నేటినిజం ప్రతినిధి) :ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి లో తమ్మినేని కృష్ణయ్య హత్య ఘటన నేపథ్యంలో హత్య జరిగిన ప్రదేశాన్ని పోలీస్ కమిషనర్ సందర్శించారు. నేటి నుండి ఆగష్టు 16 సాయంత్రం 6:00 గంటల వరకు 144 సెక్షన్ ఆంక్షలు అమలుల్లో వున్నందున ఎలాంటి సభలు, ర్యాలీలకు, సమావేశాలు నిర్వహించరాదని, గుంపులుగా తిరగడం నిషేధమని తెలిపారు. నిషేధం వున్న నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. గ్రామంలో ఇప్పటికే అధికారుల పర్యవేక్షణలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హత్య కేసులోని దుండగుల కోసం నాలుగు పోలీస్ బృందాలు గాలింపు..చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

నిందుతులను పట్టుకొని చట్టం ముందు నిలబెడుతామని, క్షేత్రస్థాయిలో దర్యాప్తు కొనసాగుతుందని పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

## ఉగ్రవాదుల కాల్పుల్లో గాయపడ్డ జవాన్ మృతి

శ్రీనగర్, ఆగష్టు 15: జమ్మూకశ్మీర్‌లోని నౌహట్టా ప్రాంతంలో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో జవాన్ గాయపడగా.. చికిత్స పొందుతూ సోమవారం ప్రాణాలు కోల్పోయారు. ఈ విసయాన్ని కశ్మీర్ జోన్ పోలీసులు ధ్రువీకరించారు. రెడ్‌పోరా పార్క్ సమీపంలో ఆదివారం ఉగ్రవాదులు, భద్రతా దళాల మధ్య ఎన్‌కౌంటర్ జరగ్గా.. ఓ పోలీస్‌తో పాటు ఉగ్రవాది గాయపడ్డాడు. రాంబన్‌లోని బటోటే నివాసి జవాన్ సర్ఫరాజ్ అహ్మద్ గాయపడ్డాడు. గాయపడిన జవాన్‌ను ఆసుపత్రిలో చేర్పించగా.. చికిత్స పొందుతూ మృతి చెందారు. నౌహట్టా ప్రాంతంలోని రెడ్‌పోరా పార్క్ సమీపంలో భద్రతా దళాల పార్టీని లక్ష్యంగా చేసుకుని బైక్‌పై వచ్చిన ఉగ్రవాదులు కాల్పులు జరిపారని పోలీసులు తెలిపారు. బలగాలు సైతం వేగంగా స్పందించి దాడిని తిప్పికొట్టారు. ఆ తర్వాత ఉగ్రవాదులు తప్పించుకొని పారిపోయారు. ఆ తర్వాత సంఘటన స్థలం నుంచి మోటార్ సైకిల్, ఏకే47 స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.



# తమ దేశాన్ని అమితంగా ప్రేమించే భారతీయులు గర్వంగా, గౌరవంగా మరియు కీర్తితో ఆవిష్కరింపజేయడం చాలా సంతోషాన్నిస్తుంది- ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఆగష్టు 15: స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ మహత్తర సందర్భంగా నా ప్రియమైన దేశప్రజలకు శుభాకాంక్షలు. అందరికీ చాలా అభినందనలు! మన త్రివర్ణ పతాకాన్ని భారతదేశం నలుమూలల్లోనే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా తమ దేశాన్ని అమితంగా ప్రేమించే భారతీయులు గర్వంగా, గౌరవంగా మరియు కీర్తితో ఆవిష్కరింపజేయడం చాలా సంతోషాన్నిస్తుంది. భారతదేశాన్ని ప్రేమించే ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. మన స్వాతంత్ర్యాన్ని జరుపుకునే ఈ అమృత్ మహోత్సవ్ పండుగ సందర్భంగా నా ప్రియమైన భారతీయులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈరోజు చారిత్రక ప్రాధాన్యత కలిగిన రోజు. కొత్త సంకల్పంతో, కొత్త బలంతో కొత్త మార్గంలో ముందుకు సాగడానికి ఇది ఒక శుభ సందర్భం.

బానిసత్వ కాలమంతా స్వాతంత్ర్య పోరాటంలోనే గడిచింది. వందల సంవత్సరాలుగా బానిసత్వానికి వ్యతిరేకంగా దేశప్రజలు పోరాడని కాలం, ప్రదేశం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించవలసిన అవసరం లేదు. కొందరు మహానుభావులు వారి జీవితం కోల్పోయారు, హింసను సహించారు, ఎన్నో త్యాగాలు చేశారు. దేశప్రజలమైన మనమందరం అటువంటి ప్రతి మహానుభావునికి, ప్రతి త్యాగానికి, ప్రతి బాలిదానానికి శిరస్సు వంచి నమస్కరించడానికి ఈ రోజు ఒక అవకాశం. వారి రుణాన్ని అంగీకరించడానికి, వారిని స్మరించుకోవడానికి, వారి కలలను సాధ్యమైనంత త్వరగా నెరవేరుస్తానని ప్రతిజ్ఞ చేయడానికి కూడా మనకు అవకాశం ఉంది. తమ జీవితమంతా కర్తవ్య మార్గంలో దేశం కోసం అంకితం చేసిన పూజ్య బాపు, నేతాజీ సుభాష్ చంద్రబోస్, బాబాసాహెబ్ అంబేద్కర్, వీర్ సావర్కర్ లకు దేశప్రజలమైన మనమందరం కృతజ్ఞులం. కర్తవ్య మార్గమే వారి జీవిత మార్గం. మంగళ్ పాండే, తాత్యా తోపే, భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు, చంద్రశేఖర్ ఆజాద్, అష్ఫాకుల్లా ఖాన్, రామ్ ప్రసాద్ బిస్మిల్ వంటి అసంఖ్యాక విప్లవ వీరులు బ్రిటిష్ పాలన పునాదిని కదిలించారు. వారి పట్ల ఈ దేశం కృతజ్ఞతతో ఉంది. రాణి లక్ష్మీబాయి, ఝల్కారీ బాయి, దుర్గాభాభి, రాణి గైడిన్లు, రాణి చెన్నమ్మ, బేగం హజ్రత్ మహల్, వేలు నాచ్చియార్, ఆ వీరనారీమణులకు ఈ జాతి రుణపడి ఉంటుంది.

భారత మహిళా శక్తి సంకల్ప బలం ఎంత గొప్పదంటే, భారతదేశంలోని మహిళలు వారి త్యాగం, బాలిదానంతో ఏమి సాధించగలరో మనకు చూపించారు, అసంఖ్యాకమైన వీరవనితలను ఈ సందర్భంలో స్మరించుకోవడంలో ప్రతి భారతీయుడు గర్వపడతాడు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన, స్వాతంత్ర్యం తర్వాత దేశాన్ని నిర్మించిన డాక్టర్ రాజేంద్రప్రసాద్ గారు, నెహ్రూ గారు, సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్, శ్యామా ప్రసాద్ ముఖర్జీ, లాల్ బహదూర్ శాస్త్రి, దీన్ దయాళ్ ఉపాధ్యాయ్, జై ప్రకాశ్ నారాయణ్, రామ్ మనోహర్ లోహియా, ఆచార్య వినబాభావే, నానాజీ దేశ్ ముఖ్, సుబ్రహ్మణ్యభారతిలకు శిరస్సు వంచి నమస్కరించే అవకాశం ఈ రోజు లభించింది.

స్వాతంత్ర్య పోరాటం గురించి మాట్లాడేటప్పుడు, అడవుల్లో నివసిస్తున్న మన గిరిజన సమాజాన్ని గుర్తించడం మరచిపోలేము. స్వాతంత్ర్య ఉద్యమ గొంతుకగా నిలిచి, మారుమూల అరణ్యాలలో ఉన్న నా ఆదివాసీ సోదర సోదరీమణులను, తల్లులను, యువతను మాతృభూమి కోసం జీవించి చనిపోయేలా ప్రేరేపించిన భగవాన్ బిర్సా ముండా, సిద్ధూ-కణ్హు, అల్లూరి సీతారామరాజు, గోవింద్ గురు వంటి లెక్కలేనన్ని పేర్లు ఉన్నాయి. స్వాతంత్ర్య సంగ్రామానికి అనేక రూపాలు ఉండటం దేశం అదృష్టం మరియు నారాయణ్ గురు గురు, స్వామి వివేకానంద, మహర్షి అరబిందో, గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్, అటువంటి ఎందరో మహానుభావులు భారతదేశ ప్రతి మూలలో, ప్రతి గ్రామంలో దేశ చైతన్యాన్ని మేల్కొల్పడం మరియు ఈ చైతన్యాన్ని సజీవంగా ఉంచడం అటువంటి అంశం.

గత సంవత్సరంగా, దేశం 'అమృత మహోత్సవ్' ఎలా జరుపుకుంటుందో మనం చూస్తున్నాం. ఇదంతా 2021లో దండి యాత్రతో ప్రారంభమైంది. స్వాతంత్ర్య 'అమృత్ మహోత్సవ్' లక్ష్యాల పరిధిని విస్తరించేందుకు ప్రజలు భారతదేశంలోని ప్రతి జిల్లాలో, ప్రతి మూలలో కార్యక్రమాలను నిర్వహించారు. ఒకే ప్రయోజనం కోసం ఇంత భారీ మరియు సమగ్రమైన పండుగ జరుపుకోవడం బహుశా చరిత్రలో ఇదే మొదటిసారి. కొన్ని కారణాల వల్ల చరిత్రలో ప్రస్తావించని లేదా మరచిపోయిన గొప్ప వ్యక్తులందరినీ భారతదేశంలోని ప్రతి మూలలో స్మరించుకునే ప్రయత్నం జరిగింది. ఈ రోజు, దేశం దేశం నలుమూలల నుండి అలాంటి వీరులు మరియు మహానుభావులు, నిస్వార్థ, ధైర్యవంతులందరినీ వెతుకుతూ వారికి నివాళులు అర్పించింది. 'అమృత్ మహోత్సవ్' సందర్భంగా ఈ మహానుభావులందరికీ నివాళులు అర్పించే అవకాశం లభించింది.

నిన్న ఆగస్టు 14న దేశవిభజన తాలూకు తీవ్ర గాయాలను 'విభజన విభీషిక స్మారక దినోత్సవం' నాడు భారమైన హృదయంతో భారతదేశం స్మరించుకుంది. అలాంటి కోట్లాది మంది ప్రజలు త్రివర్ణ పతాక వైభవం కోసం ఎంతో శ్రమించారు. మాతృభూమి పట్ల వారి ప్రేమ కారణంగా వారు చాలా భరించారు మరియు వారు సహనాన్ని కోల్పోలేదు. భారతదేశం పట్ల వారి ప్రేమతో కొత్త జీవితాన్ని ప్రారంభించాలనే వారి సంకల్పం స్ఫూర్తిదాయకమైనది మరియు నమస్కరించదగినది.

ఈ రోజు మనం 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'ను జరుపుకుంటున్నప్పుడు, దేశం కోసం జీవించి, మరణించిన వారు, గత 75 సంవత్సరాలలో దేశం కోసం తమ జీవితాలను అంకితం చేసినవారు, దేశాన్ని రక్షించి, దేశ తీర్మానాలను నెరవేర్చిన వారు చేసిన సేవలను గుర్తు చేసుకోవడానికి ఇది ఒక అవకాశం. సైనిక సిబ్బంది, పోలీసు సిబ్బంది, బ్యూరోక్రాట్లు, ప్రజా ప్రతినిధులు, స్థానిక స్వపరిపాలన, రాష్ట్ర పరిపాలన లేదా కేంద్ర పరిపాలన నిర్వాహకులు కావచ్చు. 75 ఏళ్లలో అనేక సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ దేశాన్ని ముందుకు తీసుకెళ్లడానికి సాధ్యమైన ప్రతిదాన్ని చేసిన దేశంలోని కోట్లాది మంది పౌరులు చేసిన కృషిని కూడా ఈ రోజు మనం జ్ఞప్తికి తెచ్చుకోవాలి.

75 సంవత్సరాల మా ప్రయాణం అనేక ఎత్తుపల్లాలతో నిండి ఉంది. సుఖదుఃఖాల నీడ ఊగిసలాడుతోంది. దీని మధ్యలో కూడా మన దేశప్రజలు విజయాలు సాధించారు, కృషి చేశారు, వదల్లేదు. తీర్మానాలను వారు మనకభారనివ్వలేదు. వందల సంవత్సరాల వలస పాలన భారతదేశంపై, భారతీయుల మనోభావాలపై తీవ్ర గాయాలను కలిగించిందన్నది వాస్తవం. కాని ప్రజలు స్థితిస్థాపకంగా, ఉద్వేగభరితంగా ఉన్నారు. అందుకే, పేదరికం మరియు అవమానాలు ఉన్నప్పటికీ దేశాన్ని పునరుద్ధరించగలిగారు. స్వాతంత్ర్యోద్యమం చివరి దశలో ఉన్నప్పుడు దేశాన్ని భయభ్రాంతులకు గురిచేయడానికి, నిరుత్సాహపరిచేందుకు మరియు నిరాశపరిచేందుకు అన్ని ప్రయత్నాలు జరిగాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బ్రిటిష్ వారు ఎప్పుడు వెళ్లిపోతారో, దేశం చెల్లాచెదురుగా, చితికిపోతుందేమోనన్న భయాందోళనలు ఉన్నాయి; ప్రజలు అంతర్గత యుద్ధాలతో మరణిస్తారు; భారతదేశం అంధకార యుగంలోకి వెళ్లిపోతుందని ఎన్నో భయాందోళనలు వ్యక్తమయ్యాయి.

కానీ ఇది భారత నేల అని, ఈ మట్టికి శక్తి ఉందని వారికి తెలియదు. ఈ దేశం శతాబ్దాలుగా మనుగడ సాగించడానికి అపరిమితమైన సామర్థ్యాన్ని కలిగి ఉంది మరియు శక్తివంతమైన పాలకులకు మించి కూడా ప్రభావం చూపుతుంది. అటువంటి అపారమైన సామర్థ్యాలు మరియు స్థితిస్థాపకత ఫలితంగానే మన దేశం ఆహార సంక్షోభం లేదా యుద్ధం కావచ్చు అసంఖ్యాకమైన ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొన్నప్పటికీ బలంగా ఆవిర్భవించింది. మన అమాయక దేశప్రజలను చంపిన ఉగ్రవాద కార్యకలాపాల ద్వారా మాపై విసిరిన సవాళ్లను మేము విరమించుకున్నాము. మేము ప్రాక్సీ యుద్ధం, ప్రకృతి వైపరీత్యాలు, విజయాలు మరియు వైఫల్యాలు, ఆశలు, నిరాశలను భరించాము, అయినప్పటికీ అటువంటి అన్ని సందర్భాలలోనూ అధైర్యపడలేదు. కానీ ఈ అధ్వాన్నమైన దశల మధ్య కూడా, భారతదేశం అలుపెరగని పురోగతి సాధిస్తోంది. ఒకప్పుడు ఇతరులు భారతదేశానికి భారంగా భావించిన భారతదేశం యొక్క వైవిధ్యం భారతదేశం యొక్క అమూల్యమైన శక్తిగా నిరూపించబడింది. దాని శక్తికి బలమైన సాక్ష్యం.

భారతదేశం బలమైన సంస్కృతి, విలువల యొక్క స్వాభావిక సామర్థ్యాన్ని కలిగి ఉందని ప్రపంచం గుర్తించలేదు, మనస్సు మరియు అంతర్లీనంగా పొందుపరిచిన ఆలోచనల బంధం; అంటే – భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లి. మరియు వారి మనస్సులలో ప్రజాస్వామ్యం మెండుగా ఉన్నవారు దృఢ సంకల్పంతో మరియు సంకల్పంతో నడుచుకుంటే, అది ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన సుల్తానులకు వినాశనాన్ని సూచిస్తుంది. ఈ ప్రజాస్వామ్య మాత, ఈ అమూల్యమైన శక్తి మనకు ఉందని మన దేశం అందరికీ నిరూపించింది.

75 ఏళ్ల ప్రయాణంలో ఆశలు, ఆకాంక్షలు, ఎత్తుపల్లాల మధ్య అందరి కృషితోనే ఇంత దూరం చేరగలిగాం. మరియు 2014లో, నా దేశస్థులు నాకు ఈ బాధ్యతను అప్పగించినప్పుడు, ఎర్రకోట ప్రాకారాల నుండి ప్రియమైన నా దేశవాసుల కీర్తిని కీర్తిస్తూ పాడే భాగ్యం పొందిన, స్వేచ్ఛా భారతదేశంలో జన్మించిన మొదటి భారతీయుడిని నేను. అయితే ఈరోజు నేను నేర్చుకున్నదంతా మీ అందరి నుండి. నీ సుఖ దుఃఖాలు అర్థం చేసుకోగలిగాను. మీ దేశం పట్ల మీకున్న ఆశలు మరియు ఆకాంక్షల గురించి మీ ఆత్మ పిలుపునిస్తోందని నేను గ్రహించగలిగాను. మీ కలలను నేను స్వీకరించగలిగిన దానితో, నా పదవీ కాలంలో వెనుకబడిన మరియు ప్రధాన స్రవంతిలో భాగం కాకుండా కోల్పోయిన ఆ దేశస్థులకు సాధికారత కల్పించడంలో నేను పూర్తిగా మునిగిపోయాను. వారు అట్టడుగున ఉన్న, బహిష్కరించబడిన, దోపిడీకి గురైన, బాధితులైన, అణగారిన, గిరిజనులు, మహిళలు, యువత, రైతులు లేదా దివ్యాంగులు కావచ్చు. భారతదేశం యొక్క తూర్పు లేదా పడమర, ఉత్తరం లేదా దక్షిణం, సముద్రపు తీర ప్రాంతాలు లేదా హిమాలయ శిఖరాల నుండి, మహాత్మాగాంధీ యొక్క చేరిక యొక్క దార్శనికతను నెరవేర్చడానికి నేను నన్ను అంకితం చేసుకున్నాను. చివరి మైలు వద్ద కూర్చున్న వ్యక్తిని శక్తివంతం చేయడం మరియు ఉద్ధరించడం అనే అతని దృష్టికి నేను కట్టుబడి ఉన్నాను. స్వాతంత్ర్యం పొందిన అనేక దశాబ్దాల అనుభవం కారణంగా గత ఎనిమిది సంవత్సరాలలో ఈ మిషన్ ఫలాన్ని నేను చూడగలను. అమృత్ మహోత్సవ్ రోజున 75 సంవత్సరాల మహిమాన్వితమైన వార్షికోత్సవాన్ని ఈ రోజు ప్రారంభిస్తున్నాం. ఈ అమృత్‌కాల్ తొలిరోజు ఉదయం, ఇంతటి అపారమైన సంపద కలిగిన దేశాన్ని చూసి గర్వంతో నిండిపోయాను.

భారతీయులు ఒక ఆకాంక్షాత్మక సమాజంగా ఆవిర్భవించిన అతి పెద్ద అదృష్టాన్ని నేను ఈ రోజు చూస్తున్నాను. ఆకాంక్షాత్మక సమాజంగా ఉండటం అనేది ఏ దేశానికైనా అతిపెద్ద ఆస్తి. ఈ రోజు భారతదేశంలోని ప్రతి మూల, మన సమాజంలోని ప్రతి వర్గం మరియు శ్రేణులు ఆకాంక్షలతో నిండి ఉన్నందుకు మేము గర్విస్తున్నాము.

దేశంలోని ప్రతి పౌరుడు పరిస్థితులను మార్చాలని కోరుకుంటాడు, పరిస్థితులు మారాలని కోరుకుంటాడు, కానీ వేచి ఉండటానికి సిద్ధంగా లేడు. తన కళ్లముందు ఇలాంటివి జరగాలని, తన కర్తవ్యంలో భాగంగా చేయాలనుకుంటాడు . అతనికి వేగం కావాలి, పురోగతి కావాలి. అతను తన కళ్ల ముందు 75 ఏళ్లలో ప్రతిష్ఠాత్మకమైన కలలన్నింటినీ నెరవేర్చుకోవడానికి ఆసక్తిగా మరియు ఉత్సాహంగా ఉన్నాడు. ఇది కొంతమందికి సమస్యలను కలిగిస్తుంది. ఎందుకంటే ఆశావహ సమాజం ఏర్పడినప్పుడు ప్రభుత్వాలు కూడా కత్తిమీద సాముతో పాటు కాలానికి తగ్గట్టుగా నడుచుకోవాలి. మరియు అది కేంద్ర ప్రభుత్వం అయినా, రాష్ట్ర ప్రభుత్వాలు అయినా, స్థానిక స్వపరిపాలన సంస్థలు అయినా, ఎలాంటి పాలనా వ్యవస్థ అయినా, ప్రతి ఒక్కరూ ఈ ఆకాంక్షాత్మక సమాజాన్ని పరిష్కరించాలి మరియు వారి ఆకాంక్షల కోసం మనం ఎక్కువ కాలం వేచి ఉండలేమని నేను నమ్ముతున్నాను. మన ఆశయ సమాజం చాలా కాలంగా ఎదురుచూస్తోంది. కానీ ఇప్పుడు వారు తమ భవిష్యత్ తరాలను వేచి ఉండమని బలవంతం చేయడానికి సిద్ధంగా లేరు, అందుకే ఈ 'అమృత్ కాల్' మొదటి ఉషోదయం ఆ ఆకాంక్ష సమాజం యొక్క ఆకాంక్షలను నెరవేర్చడానికి మనకు ఒక పెద్ద సువర్ణావకాశాన్ని తెచ్చిపెట్టింది.

ఇటీవల, మనం అలాంటి ఒక శక్తిని చూశాము మరియు అనుభవించాము. అది భారతదేశంలో సామూహిక చైతన్యం యొక్క పునరుజ్జీవనం. అటువంటి సామూహిక చైతన్యం యొక్క పునరుజ్జీవనం, స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాల అమృతం, ఇప్పుడు భద్రపరచబడుతోంది మరియు సంకలనం చేయబడుతోంది. అది ఒక తీర్మానంగా మారుతోంది, ప్రయత్నానికి పరాకాష్టగా పరిగణించబడుతుంది మరియు సాఫల్య మార్గం కనిపిస్తుంది. ఈ చైతన్య జాగృతి, ఈ పునరుజ్జీవనం మన గొప్ప ఆస్తి అని నేను అనుకుంటున్నాను.

ఈ పునరుజ్జీవనాన్ని చూడండి. ఆగస్టు 10వ తేదీ వరకు దేశంలో ఉన్న శక్తి గురించి కూడా ప్రజలకు తెలియదు. కానీ గత మూడు రోజులుగా, దేశం త్రివర్ణ పతాక సంబరాలను జరుపుకుంటున్న తీరు, త్రివర్ణ పతాకం చూపిన నా దేశంలోని సత్తాను సామాజిక శాస్త్రానికి చెందిన ప్రముఖ నిపుణులు కూడా ఈ శక్తిని ఊహించలేరు. ఇది పునః చైతన్యం మరియు పునరుజ్జీవనం యొక్క క్షణం. ప్రజలు ఇంకా దీనిని అర్థం చేసుకోవాలి. భారతదేశంలోని ప్రతి మూల 'జనతా కర్ఫ్యూ' పాటించడానికి బయటకు వచ్చినప్పుడు ఈ చైతన్యాన్ని అనుభవించవచ్చు. చప్పట్లు కొడుతూ, పాత్రలను చప్పట్లు కొడుతూ కరోనా యోధులతో దేశం భుజం భుజం కలిపి నిలబడినప్పుడు స్పృహ అనే భావన కలుగుతుంది. దీపం వెలిగించి కరోనా యోధులను పలకరించడానికి దేశం బయటకు వెళ్లినప్పుడు ఈ చైతన్యం కలుగుతుంది. కరోనా సమయంలో వ్యాక్సిన్లు తీసుకోవాలా వద్దా లేదా అనే అయోమయంతో ప్రపంచం సతమతమవుతోంది. ఆ సమయంలో, మన దేశంలోని గ్రామాల్లోని పేదలు సైతం 200 కోట్ల వ్యాక్సిన్ డోసులతో ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచారు. ఇది చైతన్యం; ఇది సామర్థ్యం, ఇది నేడు దేశానికి కొత్త బలాన్ని ఇచ్చింది.

నేను గణనీయమైన బలాన్ని చూస్తున్నాను. ఒక ఆశయ సమాజంగా, పునరుజ్జీవనంగా, అలాగే స్వాతంత్ర్యం వచ్చిన చాలా దశాబ్దాల తర్వాత, భారతదేశం పట్ల ప్రపంచం మొత్తం దృక్పథం మారిపోయింది. ప్రపంచం భారత్ వైపు గర్వంగా చూస్తోంది. మిత్రులారా, ప్రపంచం తన సమస్యలకు ఈ భారత నేలలో పరిష్కారాలను వెతుకుతోంది. ప్రపంచం యొక్క మార్పు, ప్రపంచ దృక్పథం యొక్క ఈ పరివర్తన, మన 75 సంవత్సరాల అనుభవ ప్రయాణం యొక్క ఫలితం.

ఈ తీర్మాన0తో మన0 ము0దుకు సాగడ0 ప్రార0భి0చిన విధానాన్ని ప్రప0చ0 గమనిస్తో0ది, చివరకు ఈ లోక0 కూడా ఒక క్రొత్త నిరీక్షణతో జీవిస్తు0ది. ఆకాంక్షలను నెరవేర్చే శక్తి వాస్తవానికి ఎక్కడ ఉందో ప్రపంచం గ్రహించడం ప్రారంభించింది. నేను దానిని ట్రిపుల్ పవర్ లేదా 'త్రిశక్తి'గా చూస్తాను, అంటే ఆకాంక్ష, పునః జాగృతి మరియు ప్రపంచం యొక్క ఆకాంక్షలు. ఈ విషయం మాకు పూర్తిగా తెలుసు, ఈ రోజు, జాగృతిలో నా దేశప్రజలు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. అనేక దశాబ్దాల అనుభవం తరువాత 130 కోట్ల మంది దేశప్రజలు సుస్థిర ప్రభుత్వం యొక్క ప్రాముఖ్యతను, రాజకీయ సుస్థిరత యొక్క శక్తిని, విధానాలను మరియు విధానాలలో విశ్వాసం ఎలా అభివృద్ధి చెందుతుందో ప్రపంచానికి చూపించారు. ప్రపంచం కూడా ఇప్పుడు దానిని గ్రహిస్తోంది. ఇప్పుడు రాజకీయ సుస్థిరత, విధానాల్లో చైతన్యం, నిర్ణయాలు తీసుకోవడంలో వేగం, విశ్వసనీయత మరియు విశ్వజనీన విశ్వాసం ఉన్నప్పుడు, అప్పుడు ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు అవుతారు.

'సబ్కా సాథ్, సబ్కా వికాస్' అనే మంత్రంతో మేము మా ప్రయాణాన్ని ప్రారంభించాము, కానీ క్రమంగా దేశప్రజలు దానికి 'సబ్కా విశ్వాస్ మరియు సబ్కా ప్రయాస్'తో మరిన్ని రంగులు జోడించారు. కాబట్టి, మేము మా సామూహిక శక్తిని మరియు సామూహిక సామర్థ్యాన్ని చూశాము. ఈరోజు ప్రతి జిల్లాలో 75 అమృత్ సరోవరాలను నిర్మించాలనే ప్రచారంతో 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' జరుపుకుంటున్నారు. ప్రతి గ్రామంలోని ప్రజలు ప్రచారంలో పాల్గొని తమ సేవలను అందిస్తున్నారు. తమ స్వయం కృషితో ప్రజలు తమ గ్రామాల్లో నీటి సంరక్షణ కోసం పెద్దఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నారు. అందుకే సోదర సోదరీమణులారా, అది పరిశుభ్రత ప్రచారమైనా లేదా పేదల సంక్షేమం కోసం చేసే పని అయినా, దేశం ఈ రోజు పూర్తి శక్తితో ముందుకు సాగుతోంది.

కానీ సోదర సోదరీమణులారా, 'ఆజాదీ కా అమృత్కాల్'లో మన 75 ఏళ్ల ప్రయాణాన్ని కీర్తిస్తూ, మన వీపులను తామే తడుముకుంటూ ఉంటే, అప్పుడు మన కలలు చాలా దూరం నెట్టబడతాయి. కాబట్టి, గత 75 సంవత్సరాలు అద్భుతమైనవి, వివిధ సవాళ్లు మరియు కొన్ని నెరవేరని కలలతో నిండినప్పటికీ, ఈ రోజు మనం 'ఆజాదీ కా అమృత్కాల్'లోకి ప్రవేశిస్తున్నప్పుడు, రాబోయే 25 సంవత్సరాలు మన దేశానికి చాలా ముఖ్యమైనవి. అందుకే ఈ రోజు నేను 130 కోట్ల మంది దేశప్రజల బలం గురించి మాట్లాడుతున్నప్పుడు, వారి కలలను చూస్తూ, ఎర్రకోట బురుజుల నుండి వారి తీర్మానాలను అనుభూతి చెందుతున్నప్పుడు, రాబోయే 25 సంవత్సరాలకు 'పంచ ప్రాణ్' పై మన దృష్టిని కేంద్రీకరించాలని నేను నమ్ముతున్నాను. మీరు మీ సంకల్పం మరియు బలంపై దృష్టి పెట్టాలి. 2047 నాటికి దేశం 100 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నప్పుడు ఆ 'పంచ ప్రాణ్'ను స్వీకరించడం ద్వారా స్వాతంత్ర్య సమరయోధుల కలలన్నింటినీ నెరవేర్చే బాధ్యతను మనం తీసుకోవాలి.

## శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా 75 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 15: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్లో సోమవారం 75 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల రీజినల్ ఇంఛార్జ్ ముద్రకోల రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆజాదిక అమృత్ మహోత్సవం దేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు గడుస్తున్నా వజ్రోత్సవాల వేల ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం అభినందనీయమని చెప్పారు విద్యార్థులు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, కరాటే ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుదేశ్ కుమారి , డీన్ శేఖర్ ప్రైమరీ ఇన్చార్జ్ శ్రావణి పీపీటీ మమత , ఏ ఓ సుధీర్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## వినూత్నంగా దేశభక్తి-జాగ్వార్ కారుని జాతీయజెండాలా మార్చిన సిద్ధార్థ జోషి

న్యూఢిల్లీ, ఆగష్టు 15: ఢిల్లీలో ఓ వ్యక్తి వినూత్నంగా దేశభక్తిని చాటుకున్నాడు.. గుజరాత్ లోని సూరత్ కు చెందిన సిద్ధార్థ జోషి.. తన ఖరీదైన జాగ్వార్ కారుకు జాతీయ జెండా రంగులు వేయించాడు. కారు బ్యానెట్ తో పాటు డోర్లు మీద 'ఆజాదీకా అమృత్ మహోత్సవ్', 'హర్ ఘర్ తిరంగా' ప్రచార లోగోలను పెయింట్ వేయించాడు. దీని కోసం రెండు లక్షల రూపాయల వరకు ఖర్చు చేశాడు. కారును అందంగా ముస్తాబు చేసిన తర్వాత? అందులో కుటుంబ సమేతంగా దేశ రాజధాని ఢిల్లీకి పయనమయ్యారు. సూరత్ నుంచి 1,300 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఢిల్లీని రెండు రోజుల్లో చేరుకున్నారు. పార్లమెంట్ దగ్గర కారుతో చక్కర్లు కొట్టారు. ప్రధాని మోడీతో పాటు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను కలుసుకోవాలని ఉందని తమ మనసులోని కోరికను బయటపెట్టాడు. త్రివర్ణ పతాకం రంగులో ఉన్న ఈ కారు వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

## దేశంలోని వేద పాఠశాలలన్నీ వేద విశ్వవిద్యాలయంతో అనుసంధానం : టీటీడీ ఈవో ధర్మారెడ్డి



తిరుపతి, ఆగష్టు 15: శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్వవిద్యాలయ కులపతి, టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎందరో యోధుల పోరాటాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, వారి త్యాగ ఫలితమే ఈనాటి అమృతోత్సవం అన్నారు. ఆ స్ఫూర్తితో వేద విశ్వవిద్యాలయ ఉన్నతికి అహర్నిశలూ కృషి చేయాలని, వేద విద్య పరిరక్షణ మనందరి బాధ్యతన్నారు. దేశంలో ఉన్న అన్ని వేద పాఠశాలలను ఏకీకృతం చేసి వేద విశ్వవిద్యాలయంతో అనుసంధానం చేసే ప్రక్రియకు శ్రీకారం చుడుతున్నామని చెప్పారు. వేద విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు ఉచితంగా కల్పిస్తున్నామని, బాగా చదువుకుని విజ్ఞానవంతులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. 2009 నుండి ఉన్న అడహాక్ లెక్చరర్ల సమస్యను పరిష్కరించి, వారిని పర్మినెంట్ చేశామని 2009 నుండి వారి సర్వీసులు గుర్తిస్తున్నామని, అధ్యాపకులు బోధన-పరిశోధన అంశాలలో రాజీ పడకుండా కృషి చేయాలన్నారు. ఈ సంవత్సరం అకడమిక్ క్యాలెండర్ పటిష్ఠంగా నిర్మించామని దానిని అనుసరించి అకడమిక్ వ్యవస్థను పటిష్ఠంగా నడపాలన్నారు. అధ్యాపకులు, విద్యార్థులకు ఉపన్యాస కౌశలాన్ని పెంపొందించేందుకు శ్రుతసంవర్ధిని, గవేషణ మొదలైన సభలను విశ్వవిద్యాలయం నిర్వహిస్తుందని, దీని ద్వారా విద్యార్థులు అధ్యాపకులు చక్కని ఉపన్యాసకులుగా తయారవుతారని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు ధనంజయ ద్వివేది, గురు ప్రసాద్, రోషన్ పాఠక్, ధీరజ్ దేశ భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా.ఎవి.రాధేశ్యామ్, అకడమిక్ డీన్ డా.ఫణియజ్ఞేశ్వర యాజులు, సంచాలకులు డా.సీతారామారావు, శ్రీ రామకృష్ణ, పిఆర్వో డా. బ్రహ్మాచార్యులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మురిసిన మువ్వెన్నెల జెండా



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 15: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా వేములవాడ మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థ పు మాధవి జాతీయ జెండాను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ మహనీయుల త్యాగాలను ఈ వజ్రోత్సవ వేడుకల్లో స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు . ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్యాంసుందర్రావు ,కౌన్సిలర్లు కోఆప్షన్ మెంబర్ లు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

టీఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో 75 వ భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సోమవారం వేములవాడ టీఆర్ఎస్ పట్టణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు జాతీయ జెండాను ఎగురవేశారు . ఈ సందర్భంగా పుల్కం రాజు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే ఈ స్వేచ్ఛా స్వాతంత్రాలుఅని అన్నారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం హనుమాన్లు రాజు,కౌన్సిలర్లు సిరిగిరి చందు , బింగి మహేష్ కొండ పావని, గోలి మహేష్ , కోఆప్షన్ సభ్యులు సర్వర్ బాబు న్ తెరాస రూరల్ అధ్యక్షులు గోస్కుల రవి , టీఆర్ఎస్ నాయకులు పొలాస నరేంద్ర ,భాస్కర్ రావు పీర్ మహమ్మద్ కొండ నర్సయ్య, కొండ కనకయ్య ,రా పెల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

## కొనిజర్ల ఎంపీపీని సన్మానించిన టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు



ఖమ్మం, ఆగష్టు 15: (నేటినిజం ప్రతినిధి): కొనిజర్ల మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక ఎంపీపీ గోసు మధు తన పదవి 3వ సంవత్సరాల కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా వారిని మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం నందు శాలువా కప్పి సన్మానించిన టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుమ్మా రోశయ్య, కోసూరి శ్రీనివాసరావు, దొండపునేని రామారావు, పోట్లపల్లి శేషగిరిరావు, రాయల పుల్లయ్య, ఏలూరి శ్రీనివాసరావు, గుండ్ల కోటేశ్వరరావు, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయపతాకాన్ని ఆవిష్కరించిన ఉపముఖ్యమంత్రి -ముత్యాల నాయుడు



అమరావతి, ఆగష్టు 15: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉపముఖ్యమంత్రి, విజయనగరం జిల్లా ఇంఛార్జి మంత్రి బూడి ముత్యాల నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా అభివృద్ధి గురించి సుదీర్ఘంగా ప్రసంగించారు. ఆయా శాఖలు ఏర్పాటు చేసిన అభివృద్ధి శకటాలు, పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు.

## స్వాతంత్ర్య స్ఫూర్తిని ఎప్పటికీ గుర్తుంచుకోవాలి-పవన్ కల్యాణ్

అమరావతి, ఆగష్టు 15: స్వాతంత్ర్య స్ఫూర్తిని కొన్ని రోజులకే కాకుండా కడవరకు గుర్తుంచుకోవాలని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. విజయవాడలోని మంగళగిరి జనసేన కార్యాలయంలో పవన్ కల్యాణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారందరి త్యాగాలను స్మరించుకోవడంతో పాటు వారి ఆశయాలను తీర్చేందుకు జనసేన ముందుకు వచ్చిందని తెలిపారు. రాజకీయ పార్టీలకు సైద్ధాంతిక బలం లేనిదే పార్టీ ముందుకు వెళ్లలేదన్నారు. కులం, మతం, ప్రాంతీయతత్వంతో ముందుకు సాగే పార్టీల మనుగడ కొద్దిరోజులకే పరిమితమవుతుందని పేర్కొన్నారు. నాటి స్వాతంత్ర్య సమరయోధులు ఏనాడు కులం, మతంతో పనిచేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నాదెండల్ మనోహర్, నాయకులు పాల్గొన్నారు.



# భారతదేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వం : మంత్రి ప్రశాంత్ రెడ్డి



హైదరాబాద్, ఆగష్టు 15:నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం? జిల్లా ప్రగతిపై ఆయన ప్రసంగించారు. 76వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలకు ప్రజా ప్రతినిధులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, తెలంగాణ అమర వీరుల కుటుంబాలకు, అధికారులకు, మీడియా మిత్రులకు నా శుభాకాంక్షలు మరియు విద్యార్థిని విద్యార్థులకు నా ఆశీస్సులు అన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి అయినది అని, ఈ 75 సంవత్సరాలలో భారతదేశం అనేక రంగాలలో అభివృద్ధి సాధిస్తూ భిన్నత్వంలో ఏకత్వాన్ని నిరూపించుకుంటూ ప్రపంచ దేశాలకు తమ సత్తా ఏంటో చాటిచెప్తూ ముందుకు సాగుతున్నదన్నారు.

ఈ సందర్భంగా స్వాతంత్ర్యం కొరకు జీవితాలను త్యాగం చేసిన వారిని ఒకసారి స్మరించుకొనుట మన విధి అన్నారు. స్వాతంత్ర్యం ఏర్పడే నాటికి భారత దేశం చిన్న చిన్న రాష్ట్రాలుగా విభిన్న భాషలు, విభిన్న ప్రాంతాలు, వ్యక్తుల మధ్య అసమానతలతో నిండి యున్నదన్నారు. స్వాతంత్ర్యం అంటే ప్రతి పౌరుడికి కనీస సౌకర్యాలైన కూడు, గూడు, గుడ్డ లభించేలా ఉండడం తమ కాళ్ళపై తాము స్వేచ్ఛాయుతంగా ఎదగడం అన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 15 రోజుల పాటు "స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలు" ఆగష్టు 08 వ తేదీ నుండీ ఆగష్టు 22 తేదీ వరకు ప్రతి రోజు వివిధ కార్యక్రమాలను జరుపుచున్నది. ప్రతి ఇంట జెండా పండుగ జరుపుటకు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన నాడు రాష్ట్రం అనేక రంగాలలో సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ ఉన్నది. అలాంటి పరిస్థితుల నుండి రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలను అభివృద్ధి పథం వైపు మన ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుండి నడిపిస్తూ ఉన్నారు. నేడు రాష్ట్రం వ్యవసాయ రంగంలో దేశంలోనే ఉన్నత స్థానానికి చేరింది. అలాగే సంక్షేమానికి, అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ దేశంలోనే రాష్ట్రం ముందంజలో ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలైన రైతుబంధు, రైతుభీమ, కేసీఆర్. కిట్టు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, ఆసర పెన్షన్లు, గొర్రెల పంపిణి, చేపలు మరియు రొయ్యల పంపిణి, ధరణి, దళిత బంధు మొదలైనవి అమలు అవుతున్నాయి. ఈ జాతీయ పండుగ సందర్భంగా జిల్లాలో సాధించిన ప్రగతిని మీ ముందు ఉంచుతున్నాను.

# స్వతంత్ర భారతావనిలో సింగరేణి పాత్ర మహోన్నతం : సింగరేణి సంస్థ ఛైర్మన్ శ్రీధర్



హైదరాబాద్, ఆగష్టు 15:సింగరేణి సంస్థ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ వచ్చిందని, దీనిని కొనసాగిస్తూ రాష్ట్ర, దేశ విద్యుత్ అవసరాలు తీర్చేందుకు రానున్న ఐదేళ్ల లో 10 కొత్త ప్రాజెక్టులను ప్రారంభించుకోనున్నామని తద్వారా 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించనున్నామని, దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.శ్రీధర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సందేశమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన స్వాతంత్ర్య సమర యోధులకు ఘన నివాళులు అర్పిస్తూ సింగరేణి సంస్థ స్వాతంత్ర్య భారతావనికి చేసిన సేవలను ప్రస్తుతించారు. సింగరేణి సంస్థ దక్షిణ భారత దేశంలోని విద్యుత్ సంస్థలకు తగినంత బొగ్గును అందించి ఈ ప్రాంత ప్రగతికి తోడ్పడిందని, అలాగే 2000 పరిశ్రమలకు బొగ్గు సరఫరా చేయడం ద్వారా దేశ ప్రగతిలో భాగస్వామి అయిందన్నారు. ఇదే ఒరవడిలో సింగరేణి సంస్థ బొగ్గుతో పాటు థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్ రంగాల్లోకి కూడా అడుగు పెట్టి దేశాభివృద్ధికి తోడ్పడుతోందన్నారు. ఇప్పటికే 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని సింగరేణి సంస్థ నిర్మించి అత్యుత్తమ పీఎల్ఎఫ్ తో దేశంలోని ఉత్తమ థర్మల్ కేంద్రంగా గుర్తింపు పొందిందని, ఈ ప్రగతిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం మరో 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించగా ఇది కూడా త్వరలోనే కార్యరూపం దాల్చనుందన్నారు.

సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత గత ఎనిమిదేళ్ల కాలంలో అద్భుతమైన వృద్ధిని సాధించిందని, తెలంగాణ రాక ముందు 12 వేల కోట్ల టర్నోవర్ ఉండగా అది గత ఆర్థిక సంవత్సరానికి 26,500 కోట్లకు చేరిందని, అలాగే ఉత్పత్తి, బొగ్గు రవాణా, లాభాల్లో కూడా మహారత్న కంపెనీలకు ధీటుగా వృద్ధిని నమోదు చేసిందని తెలిపారు. ఇదంతా ఉద్యోగులు, అధికారులు, కార్మికులు, కార్మిక సంఘాల నాయకుల సమష్టి కృషి వల్లే సాధ్యమైందన్నారు. మరో మూడు నెలల్లో ఒడిశా రాష్ట్రంలోనే నైనీ బొగ్గు బ్లాకు నుండి బొగ్గు ఉత్పత్తి ప్రారంభమవుతుందనీ దీనితో పాటు ఇతర రాష్ట్రాల్లో కొత్త బొగ్గు బ్లాకుల కోసం సింగరేణి ప్రయత్నిస్తుందన్నారు. రానున్న ఐదేళ్ల కాలంలో 100 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేరడానికి కంకణబద్ధులై కృషి చేయాలని, తద్వారా సింగరేణి 50 వేల కోట్ల టర్నోవర్ ను 3 వేల కోట్లకు పైగా లాభాలను సాధించగలమన్నారు. సింగరేణి ప్రగతికి సహకరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి దేశంలో మరెక్కడా లేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను కంపెనీ కార్మికుల కోసం ప్రకటించారని, వీటిని విజయవంతంగా అమలు జరుపుతున్నామన్నారు. ఈ ఏడాది 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి కోసం ప్రతీ ఒక్కరూ మరింత అంకితభావంతో పనిచేయాలని, తద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో రికార్డుస్థాయిలో 33 వేల కోట్లకు పైగా టర్నోవర్ ను లాభాలను నమోదు చేయగలుగుతామన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ అధికారిగా ఎంపికైన డీజీఎం (మార్కెటింగ్) సత్తు సంజయ్‌ని, స్పోర్ట్స్ సూపర్ వైజర్ షాలెం కుమారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అడ్వైజర్లు డి.ఎన్.ప్రసాద్ (మైనింగ్), సురేంద్ర పాండే (ఫారెస్ట్రీ), ఈడీ (కోల్ మూమెంట్) జె.ఆల్విన్, జీఎం (కో ఆర్డినేషన్) కె.సూర్యనారాయణ, జీఎం (మార్కెటింగ్) ఎం.సురేశ్, కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎన్.వి.రాజశేఖరరావు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఎన్.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్ శశాంక



వరంగల్, ఆగష్టు 15: భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కె. శశాంక జాతీయ పతాకావిష్కరణ గావించారు. కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, జిల్లా అధికారులు, ఏ.ఓ. వెంకట రమణ, తదితరులు పాల్గొనాన్రు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. ఎందరో వీరులు అలుపెరగని పోరాటం చేస్తేనే నేటి మన స్వాతంత్ర్యం సిద్ధించిందని, మనం పీల్చుకుంటున్న స్వేచ్ఛా వాయువులు ఎందరో వీరులు వదిలిన తుది శ్వాసల ఫలితమే అన్నారు. మాన్యుల నుండి సామాన్యుల వరకు ఏక దీక్షతో సాగించిన ఉద్యమ కారణంగానే పరాయి పాలన అంతమైందని, దేశభక్తుల త్యాగం చిరస్మరనీయమన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ కు ఉత్తమ సేవా పతకం



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 15: (నేటినిజం ప్రతినిధి): 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ... విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభా, సేవలు కనబరిచినందుకు హెడ్ కానిస్టేబుల్ మల్యాల శ్రీనివాస్ కు సేవ పతకం దక్కింది

.సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన స్వతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ఆయన ఈ సేవా పతకాన్ని అందుకున్నారు.

ఈ సందర్భంగా తోటి సిబ్బంది , మిత్ర బృందం హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీశైలం జలాశయానికి పోటెత్తిన వరద.. పది గేట్లు ఎత్తివేత..

అమరావతి, ఆగష్టు 15: శ్రీశైలం జలాశయానికి వరద ఉధృతి కొనసాగుతోంది. దీంతో అధికారులు జలాశయం 10 గేట్లు 12 అడుగుల మేర ఎత్తివేసి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఇన్ ఫ్లో 3,79,455 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 3,81,142 క్యూసెక్కులుగా ఉంది. అలాగే జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 884.60 అడుగులకు చేరింది. పూర్తిస్థాయి నీటి నిల్వ 215.8070 టీఎంసీలకు గాను? ప్రస్తుతం 213.4011 టీఎంసీలుగా నమోదు అయ్యింది. మరోవైపు శ్రీశైలం కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.

# డీజీపీ మహేందర్ రెడ్డికి కరోనా

హైదరాబాద్, ఆగష్టు 15:తెలంగాణ డీజీపీ మహేందర్ రెడ్డి కరోనా బారిన పడ్డారు. డీజీపీకి కరోనా పాజిటివ్ నిర్ధారణ అయిన నేపథ్యంలో గోల్కొండ కోటలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల బందోబస్తును ఏడీజీ జితేందర్ పర్యవేక్షించారు.

# సంగారెడ్డిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



సంగారెడ్డి జల్లా సామూహిక కలెక్టరేట్ భవనంలో జాతీయ జెండా ఎగురవేసిన జిల్లా కలెక్టర్ శరత్. చిత్రంలో అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి తదితర అధికారులు, ప్రజలు.



సంగారెడ్డి పట్టణంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జాతీయ జెండా ఆవిష్కరించిన రాష్ట్ర హోమ్ శాఖా మంత్రి మహుముద్ అలీ. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ మంజు శ్రీ, జహీరాబాద్ ఎంపి బిబిపటిల్, జిల్లా కలెక్టర్ శరత్, అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, ఎస్పీ రమణ కుమార్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా ఎగురవేస్తూ విద్యుత్ ఘాతంతో ఇద్దరు మృతి



మెదక్, ఆగష్టు 15: నేటినిజం ప్రతినిధి): స్వాతంత్ర్య దినోత్సవం రోజున జాతీయ జెండా ఎగురవేస్తూ ఇద్దరు మృతి చెందడం పట్ల పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. సంఘటన విషయం తెలియగానే.. పటాన్ చెరు పట్టణంలో మాక్స్ క్యూర్ ఆసుపత్రికి వెళ్లి మృతుల కుటుంబాలను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. మృతదేహాలకు పటాన్ చెరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి, వారి స్వగ్రామాలకు తరలించాలని డీఎస్పీ భీమ్ రెడ్డిని ఆదేశించారు.

# స్వాతంత్ర్య వేడుకల్లో విషాదం.. గుండెపోటుతో చిరువ్యాపారి మృతి

హైదరాబాద్, ఆగష్టు 15:హైదరాబాద్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా విషాదం నెలకొంది. సంతోషంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెండా వందనం చేసిన తర్వాత మాట్లాడుతూ గుండెపోటుతో చిరు వ్యాపారి మృతిచెందాడు. ఈ విషాద ఘటన అంబర్ పేట డీడీ కాలనీలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# 150 ఫీట్ల జాతీయ జెండా ఆవిష్కరణ



ఆదిలాబాద్. ఆగష్టు 15:మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో 150 ఫీట్ల జెండాను సోమవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ భారతి హోళ్లికెరి, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావులు హాజరై గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బటన్ నొక్కి జెండాను ఆవిష్కరించారు.

# ఎందరో మహనీయులు ప్రాణాలను తృణప్రాయంగా పెట్టి మనకు సమకూర్చిన స్వాతంత్ర్య భారత్ - జిల్లా యస్.పి. శ్రీ యం. రమణ కుమార్

సంగారెడ్డి ఆగస్టు, 15 (నేటినిజం ప్రతినిధి): 76వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకోని ఉదయం 07.45 నిమిషాలకు జిల్లా పోలీస్ కార్యాలయం సంగారెడ్డి నందు జిల్లా యస్.పి. శ్రీ యం. రమణ కుమార్ జాతీయ జండాను ఎగరవేసి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలపన చేశారు. ఈ సందర్భంగా యస్.పి. మాట్లాడుతూ సిబ్బందికి, జిల్లా ప్రజలందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తూ, మాతృ భూమి కోసం బ్రిటిష్ వారితో పోరాడి ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తృణప్రాయంగా పెట్టి మనకు సమకూర్చి పెట్టిన ఈ స్వాతంత్ర్య భారత్ నేటితో 76 వసంతాలను పూర్తి చేసుకుంది. ఆ మహనీయులను మనం అందరం అనుక్షణం స్మరించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డి.యస్.పి. బి. రవీంద్రారెడ్డి, డి.యస్.పి. బాలాజీ, ఎ.ఆర్.డి.యస్.పి. జనార్ధన్, యస్.బి. ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్, ఇన్స్పెక్టర్ లాలూ నాయక్, ఆర్.ఐ.లు హరిలాల్, డానియల్, కృష్ణ, యస్.బి. యస్.ఐ. యాదవరెడ్డి, డి.సి.ఆర్.బి. యస్.ఐ.లు బాలస్వామి, సూపరింటెండెంట్ లు అశోక్, వెంకటేశం, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ శాఖలో ఉత్తమ పనితీరు కనబరచిన సంగారెడ్డి జిల్లాకు చెందిన 07 మంది పోలీస్ అధికారులకు సేవా పతాకాలను మరియు 16 మంది పోలీస్ అధికారులకు అప్రిసియేషన్ సర్టిఫికేట్లను జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో తెలంగాణా రాష్ట్ర హోమ్ శాఖ మాత్యులు శ్రీ యండి. మహమూద్ అలీ గారి చేతులమీదుగా అందచేయడం జరిగింది.

సేవా పతాకాన్ని అందుకున్న వారి వివరాలు : పి. కిష్టారెడ్డి యస్.ఐ., అమీన్ పూర్ పోలీస్ స్టేషన్, యస్. నారాయణ యస్.ఐ., సిర్గాపూర్ పోలీస్ స్టేషన్, యం.డి. ఆసిఫ్ అలీ ఎ.యస్.ఐ., సి.సి.యస్. పోలీస్ స్టేషన్, అశోక్ హెచ్.సి పటాన్ చెర్, పోలీస్ స్టేషన్, శ్రీధర్ హెచ్.సి జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్, డి. సంజీవయ్య హెచ్.సి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పటాన్ చెర్, మరియు కె. ఇంద్రకాంత్ పి.సి పటాన్ చెర్, పోలీస్ స్టేషన్.

అప్రిసియేషన్ సర్టిఫికేట్లను అందుకున్న వారి వివరాలు : వి. విజయ్ పవార్ జూనియర్ అసిస్టెంట్ డి.పి.ఒ. సంగారెడ్డి, యం.డి. ఆజమ్ జూనియర్ అసిస్టెంట్ డి.పి.ఒ. సంగారెడ్డి, యన్. వేణుగోపాల్ రెడ్డి, ఇన్స్పెక్టర్ పటాన్చెరు పోలీస్ స్టేషన్, సంతోష్ కుమార్, ఇన్స్పెక్టర్ కొండాపూర్ సర్కిల్, యు. శ్రీనివాసులురెడ్డి ఇన్స్పెక్టర్, శివలింగం ఇన్స్పెక్టర్ సంగారెడ్డి రూరల్ సర్కిల్, భూపతి ఇన్స్పెక్టర్ జహీరాబాద్ టౌన్ సర్కిల్, యస్.కె. ముంతాజ్ అహ్మెద్ యస్.ఐ., సి.హెచ్. విజయ్ కృష్ణ, యస్.ఐ. గుమ్మడిదల పోలీస్ స్టేషన్, శ్రీనివాస్ రెడ్డి యస్.ఐ., డి. సల్మాన్ రాజ్ ఎ.యస్.ఐ., ఇ.డి. సజీవ హెచ్.సి ఐ.టి.సెల్ సంగారెడ్డి, ఆనంద్ పి.సి- 50, జి. రాజు పి.సి, కె. రాజలింగా గౌడ్ పి.సి మరియు యం. గోపాల్ ఎ.ఆర్.పి.సి.

**జిల్లా ఆయుధాగారంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

సంగారెడ్డి జిల్లా ఆయుధాగారంలో ఎ. ఆర్. డి. యస్. పి. జనార్ధన్ జాతీయ జండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయగీతాలాపన చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.లు హరిలాల్, డానియల్, కృష్ణ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'

## భారత స్వాతంత్ర్యోద్యమం దేశానికి స్వాతంత్ర్యం సాధించి 75 సంవత్సారాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భాన

(నిన్నటి సంచిక తరువాయి 3వ భాగం)

### భారతదేశ స్వాతంత్ర్యోద్యమం గురించి ప్రస్థావన

భారతదేశానికి స్వాతంత్ర్యం లభించి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌కు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల ఇచ్చిన పిలుపు మేరకు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' అంటే.... ఆజాదీ అంటే స్వేచ్ఛ.. అమృత్ అంటే అజరామరం. మహోత్సవ్ అంటే అతిపెద్ద సంరంభం.. 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' అంటే అజరామరమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాల సంరంభం అని అర్థం. రెండు వందల ఏళ్ల పాటు మన దేశాన్ని పాలించిన బ్రిటిష్ వలస పాలకులకు వ్యతిరేకంగా, స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం సాగిన ఉద్యమమే జాతీయోద్యమం, స్వాతంత్ర్యోద్యమం. భారత జాతి, బ్రిటిష్ పాలకుల దాస్య శృంఖలాల నుంచి విముక్తి కోసం ఎందరో మహానుభావులు, తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యాగం చేసిన ఫలితమే 1947 ఆగష్టు 15 తేది నుండి దేశానికి స్వరాజ్యం సిద్ధించి, నేడు భారతదేశం అగ్రరాజ్యాల జాబితాలో అభివృద్ధి పథంలో ముందుకు దూసుకు వెళుతోంది. నాడు ఉద్యమించిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలితమే నేడు అనుభవిస్తున్న సేచ్ఛా స్వాతంత్ర్యాల ఫలం, ఆనాడు ఉద్యమించిన స్వాతంత్ర్య సంగ్రామ యోధులను స్మరించి, ఘన నివాళులర్పిస్తూ, గత కాలపు చరిత్రలోకి వెళితే...

### భారత జాతీయవాద పుట్టుక

ప్రభుత్వ సంస్థలలో ప్రాతినిధ్యం, తమ వాణిని వినిపించే అవకాశం, శాసనాలను రూపొందిచడంలోనూ భారతదేశ పరిపాలనా వ్యవహారాలలోనూ ఓటు సంపాదించడం లాంటివి కాంగ్రెసు సభ్యులలో జాతీయవాదానికి అంకురార్పణ చేశాయి. కాంగ్రెసు వాదులు తమను తాము స్వామిభక్తులుగా భావిస్తూ, బ్రిటిషు సామ్రాజ్య భాగంగానే, తమ దేశ పరిలపాలనలో భాగస్వామ్యాన్ని ఆశించారు. దాదాభాయి నౌరోజీ, బ్రిటిషు వారి హౌస్ ఆఫ్ కామన్స్‌కు పోటీచేసి గెలిచిన మొదటి భారతీయుడిగా, ఈ ఆలోచనావిధానానికి ఒక మూర్తిభవించిన ఉదాహరణగా నిలిచారు.

బాల గంగాధర తిలక్ మొదటిసారిగా "స్వరాజ్య" వాదాన్ని వినిపించిన జాతీయవాది. తిలక్ భారతీయ సంస్కృతిని, చరిత్రను, విలువలను నిర్లక్ష్యం చేస్తూ, కించపరిచేదిగా ఉన్న బ్రిటిష్ విద్యావ్యవస్థను తీవ్రంగా నిరసించాడు. జాతీయ వాదులకు భావ ప్రకటనా స్వాతంత్ర్యం లేక పోవడాన్ని సహించలేకపోయాడు. సామాన్య భారతీయుడికి తమ దేశపు వ్యవహారాలలో ఏ విధమైన పాత్ర లేకపోవడాన్ని కూడా నిరసించాడు. వీటన్నిటినీ అధిగమించడానికి "స్వరాజ్యమే" సహజమైన, ఏకైక మార్గమని నమ్మాడు. "స్వరాజ్యం నా జన్మహక్కు" అనే ఆయన నినాదం భారతీయులందరికి స్ఫూర్తిదాయకమైంది. తిలక్ మార్గాలు అతివాద మార్గాలుగా భావింపబడ్డాయి. ప్రజలు, బ్రిటిషు వారిపై తిరుగబడటమే స్వరాజ్య సాధనా మార్గంగా భావించారాయన. బ్రిటిషు వారివైన అన్ని వస్తువులను త్యజించాలని పిలుపునిచ్చారు. బిపిన్ చంద్ర పాల్, లాలా లజపతి రాయ్ వంటి వర్ధమాన ప్రజానాయకులు ఆయనను సమర్థించారు. ఈ ముగ్గురూ "లాల్, బాల్, పాల్"గా ప్రసిద్ధులు. భారత దేశపు అతి పెద్ద రాష్ట్రాలైన మహారాష్ట్ర, బెంగాల్, పంజాబులు భారత ప్రజల ఆకాంక్షలకు, జాతీయవాదానికి రూపురేఖలను కల్పించాయి. హింస, అవ్యవస్థలను తిలక్ ప్రోత్సహిస్తున్నారని గోఖలే విమర్శించారు. కాంగ్రెసులో ప్రజా ప్రాతినిధ్యం లేనందున తిలక్ ఆయన అనుయాయులు కాంగ్రెసును విడువవలసి వచ్చింది. దీనితొ కాంగ్రెసు 1907లో రెండు ముక్కలయింది.




తిలక్ అరెస్టుతో భారతీయ తిరుగుబాటుపై అన్ని ఆశలు అడుగంటాయి. కాంగ్రెసు ప్రజల నమ్మకాన్ని కోల్పోయింది. రాబోతున్న రాజ్యాంగ సవరణలలో మినహాయింపులను, ప్రభుత్వ ఉద్యోగాలలోను, నియోజకవర్గాలలోనూ ప్రత్యేక గుర్తింపును కోరుతూ ఒక ముస్లిమ్ ప్రతినిధి దళం వైస్రాయి గిల్బర్ట్ ఇలియట్-ముర్రే-కైన్‌మౌండ్, 4 వ ఎర్ల్ ఆఫ్ మింటోని కలిసింది. బ్రిటిషు ప్రభుత్వం వారి కొన్ని కోరికలను మన్నిస్తూ, ముస్లిములకై ప్రత్యేకించిన ప్రతినిధిత్వ స్థానాలను పెంచింది. భారత ప్రభుత్వ శాసనం 1909. ముస్లిం లీగ్, హిందువులతో నిండిన కాంగ్రెసు నుండి తాము వేరని, తమ వాణి "దేశంలో దేశంయొక్క" వాణి అని నొక్కి చెప్పింది.

### బెంగాల్ విభజన

ప్రాంతీయ మరియూ రాష్ట్రీయ రాజకీయాలపై బెంగాలీ సంస్థానంలోని హిందూ మేధావుల ప్రభావం చాల ఎక్కువగా ఉండేది. జనాభా ఎక్కువగా ఉన్న ఈ చాలా పెద్ద సంస్థానాన్ని పరిపాలనా సౌలభ్యం పేరుతో, అప్పటి వైస్రాయి, గవర్నర్-జనరల్ (1899-1905) అయిన కర్జన్ రెండు భాగాలుగా చేయాలని ఆదేశించాడు. దరిమిలా ఢాకా రాజధానిగా, అస్సాంతో చేరి తూర్పు బెంగాలు, అప్పటికే బ్రిటిషు రాజధానిగా ఉన్న కలకత్తా రాజధానిగా పశ్చిమ బెంగాలు ఆవిర్భవించాయి. ఈ ఆదేశం పై బెంగాలీలు మండిపడ్డారు. దీనికి వ్యతిరేకంగా వీధి వీధినా ఉద్యమాలు జరిగాయి. పత్రికల ద్వారా ఆ ఉద్యమాలకు ప్రాచుర్యం లభించింది. ప్రజాభీష్టానికి విరుద్ధంగా, వారి భావాలకు విలువనివ్వకుండా చేసిన ఈ పని బ్రిటిషు వారి "విభజించి పాలించే" పద్ధతికి అద్దం పట్టింది. కాంగ్రెసు "స్వదేశీ" నినాదాన్నిచ్చి, బ్రిటిషు వస్తువుల బహిష్కారానికి పిలుపునిచ్చింది. ప్రజలు ఒకరికొకరు రక్షాబంధనాలను కట్టుకొని తమ సమైక్యతను ప్రదర్శించారు. ఈ రోజుల్లో రవీంద్రనాధ టాగోర్ దేశభక్తి గీతాల్ని రచిస్తూ, ఆలపిస్తూ ప్రజలను ముందుకు నడిపారు.

బెంగాలు విభజనకాలంలో కొత్త పద్ధతులలో ఉద్యమాలు జరిగాయి. ఇవే స్వదేశీ, బహిష్కరణ మార్గాలు. కాంగ్రెసువారి విదేశీ వస్తు బహిష్కరణ ఉద్యమం, సిపాయిల తిరుగుబాటు స్థాయిలో బ్రిటిషు వారిపై ప్రజా వ్యతిరేకతను పెంచగలిగింది. హింస, అణచివేతల చక్రభ్రమణం దేశంలో పలుచోట్ల జరిగింది (అలీపూర్ విస్ఫోటం). బ్రిటిషు వారు ఈ సంకట స్థితిలో నుండి బయటపడడానికి కొందరు మితవాదులకు రాజాస్థాన, సంస్థాన పదవులు ఇచ్చి, 1909లో కొన్ని రాజ్యాంగ సవరణలను తెచ్చారు. ఐదవ జార్జి రాజు 1911లో జరిపిన, బ్రిటిషు వారు సుహృద్భావ పర్యటనగా భావించే పర్యటనలో దర్బారు (దాసులు సార్వభౌమునికి విధేయతను ప్రకటించే నిండు పేరోలగం)లో బెంగాల్ విభజన రద్దును, రాజధానిని కలకత్తా నుండి ఢిల్లీకి దక్షిణాన ఒక పథకం ప్రకారం నిర్మింపబడుతున్న నగరానికి మార్పును ప్రకటించాడు. 1912 డిసెంబరు 23న రాజధాని మార్పు సందర్భంగా జరిగిన సంబరాలలో వైస్రాయి లార్డ్ హర్డింగ్ పై జరిగిన హత్యాప్రయత్నం ఢిల్లీ-లాహోర్ కుట్రగా చరిత్రకెక్కింది.

### మొదటి ప్రపంచ యుద్ధం

మొదటి ప్రపంచ యుద్ధం కాలంలో బ్రిటిషు వారు భారత దేశంలో తిరుగుబాటును శంకించారు. వారిని ఆశ్చర్యపరుస్తూ భారతదేశంలోని ముఖ్య నాయకులందరూ బ్రిటిషు వారికి అపూర్వమైన సహాయ సహకారాలనందించారు. మానవ, మానవేతర వనరులను సమకూర్చి భారత్ బ్రిటిషు యుద్ధ ప్రయత్నానికి కొండంత అండగా నిలిచింది. సుమారు 13 లక్షల మంది భారతీయులు సైనికులుగానో, పనివారలగానో ఐరోపా, ఆఫ్రికా, మధ్య ప్రాచ్యాలలో పనిచేశారు. భారత ప్రభుత్వము, అప్పటి రాజవంశాలు పెద్ద ఎత్తున భోజన వస్తువులను, ధనాన్ని, మందుగుండు సామగ్రిని అందజేశాయి. కాని పంజాబు, బెంగాలులలో బ్రిటిషు వ్యతిరేకాగ్ని రగులుతూనే ఉంది. బెంగాలు జాతీయ వాదం, పంజాబులో అశాంతి చేతిలో చేయిగా స్థానిక పరిపాలనను స్తంభింపజేశాయి. యుద్ధ ప్రారంభం నుండి ప్రవాసభారతీయులు, ముఖ్యంగా అమెరికా, కెనడా మరియూ జర్మనీలలో ఉన్నవారు, బెర్లిన్ కమిటీ, గదర్ పార్టీల ఆధ్వర్యంలో భారతదేశంలో ఐరిష్ రిపబ్లిక్, జర్మనీ, టర్కీల సహాయంతో 1857 తరహా తిరుగుబాటు జరుప తలపెట్టిన భారీ ప్రయత్నం హిందూ-జర్మన్ కుట్రగా పేరొందింది. ఈ కుట్రలో భాగంగా ఆఫ్ఘనిస్థానును కూడా బ్రిటిషు భారత్ పై ఉసిగొల్ప ప్రయత్నం జరిగింది. తిరుగుబాట్లకు జరిగిన అనేక ప్రయత్నాలలో ఫిబ్రవరి తిరుగుబాటు, సింగపూరు తిరుగుబాటు ముఖ్యమైనవి. ఈ ప్రయత్నాలన్నీ గట్టి అంతర్జాతీయ గూఢచర్యంతోనూ, కరమైన చట్టాల (భారత రక్షణ చట్టం 1915) తోనూ పది సంవత్సరాలపాటు అణచివేయబడ్డయి. మొదటి ప్రపంచ యుద్ధానంతరం, యుద్ధంలో జరిగిన భారీ ప్రాణనష్టం, పెరిగిన పన్నులతో మరింత పెరిగిన ద్రవ్యోల్బణం, సర్వవ్యాపకమైన ఫ్లూ మహమ్మారి, మందగించిన వ్యాపారాలు భారత ప్రజల బ్రతుకులను మరింత కష్టతరం చేసాయి. బ్రిటిష్ పాలననంతమొందిచడానికి భారత సైనికులు దేశంలోకి ఆయుధాలను దొంగతనంగా తెచ్చారు. కాంగ్రెసు లోని మితవాద, అతివాద గుంపులు మరల కలసి పనిచేయడంతో యుద్ధపూర్వ జాతీయవాదం పునర్జీవితమైంది. 1916లో రాజకీయాధికారాల పంపిణీ, దేశంలో ఇస్లాం భవితవ్యాలపై కాంగ్రెసు, ముస్లిం లీగ్ ఒక ఒప్పందం చేసుకున్నాయి. దీనికి లక్నో ఒప్పందం అని పేరు.

బ్రిటిషర్లు మొదటి ప్రపంచ యుద్ధంలోభారత దేశ సహాయానికి ప్రతిఫలంగా భారత జాతీయవాద కోర్కెలపై చూద్దాం, చేద్దాం పద్ధతినే అవలంబించారు. 1917 ఆగస్టులో భారత ప్రభుత్వ కార్యదర్శి అయినఎడ్విన్ శామ్యూల్ మోంటగు, భారత చట్టసభలో ఈ క్రింది ప్రాముఖ్యమైన ప్రకటన చేశాడు. "భారత దేశంపై ఆంగ్లేయుల దృక్పథం ఏమిటంటే ప్రతి నిర్వహణా శాఖలోనూ భారతీయుల సంఖ్యను, ప్రాముఖ్యతనూ పెంచుతూ, స్వయం నిర్వహణా వ్యవస్థలని క్రమంగా అభివృద్ధి చేసి ఒక అభివృద్ధి కాముకమైన ప్రభుత్వాన్ని భారత దేశంలో ఏర్పాటుచేసి,ఈ దేశాన్ని బ్రిటిష్ సార్వభౌమాధికార సామ్రజ్యంలోని అవిభాజ్య భాగంగా తయారు చెయ్యడం". ఈ కలని సాకారంచేసే ప్రయత్నం భారత్ ప్రభుత్వ చట్టం1919 లోకనిపించింది.ఆ చట్టం ద్వంద నిర్వహణా విధానాన్నిప్రవేశపెట్టింది. దీంట్లో భారతదేశం నుండి ఎన్నుకోబడిన శాసనకర్తలు, బ్రిటీషు ప్రభుత్వం నియమించిన అధికారులు అధికారాన్నిపంచుకుంటారు. ఈ చట్టం కేంద్రీయ, ప్రాంతీయ శాసనసభలనీ, వోటు హక్కునీ విస్తృత పరచింది. ద్వంద నిర్వహణా విధానం అమలు కాగానే ప్రాంతీయ పరిధిలో అనేక మార్పులు వచ్చాయి.అనేకమైన అవివాదాస్పద మంత్రిత్వ శాఖలు, వ్యవసాయం, ప్రాంతీయ ప్రభుత్వాలు, ఆరోగ్యం, విద్య, ప్రజా పనులు లాంటివి భారతీయులకి ఒప్పచెప్పి, సున్నితమైన ఆర్థిక శాఖ, పన్నులు, శాంతి భద్రతలు మాత్రం ప్రాంతీయ బ్రిటీషు నిర్వాహకులు అట్టిపెట్టుకున్నారు.

మరిన్ని వివరాలు 4వ భాగం రేపటి సంచికలో

స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకలు సందర్భముగా యావత్ భారతావనికి శుభాకాంక్షలు!
జై భారత్!



-శారద శృంగేరి
9490 26 1119

# ఎంఐఎం పార్టీ కార్యాలయంలో ఘనంగా 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు

## పలు రంగాల్లో సేవలందించిన ప్రముఖులకు ఆత్మీయ సన్మానం చేసిన గులాం అహ్మద్ హుస్సేన్





కరీంనగర్ , ఆగష్టు 15: (నేటినిజం ప్రతినిధి): నగరంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయంలో 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా ఉదయం ఏడు గంటలకు సోమవారం ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు, తెలంగాణ హజ్ కమిటీ మెంబర్ సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలు రంగాలో సేవలందిస్తున్న ప్రముఖులను మెమొంటోలతో పాటు శాలువాలు కప్పి ఆత్మీయంగా సన్మానించారు. 10 మంది వికలాంగులను సైతం సన్మానించారు. సాహితీ గౌతమి బాధ్యులు, ఎస్సార్ఆర్ డిగ్రీ కళాశాల రిటైర్డ్ గంద్ర లక్ష్మణరావు, రేకుర్తి మైనారిటీ కళాశాల ప్రిన్సిపల్ మోనిక సోనీ, కరాటే కోచ్ ఎంఏ మన్నాన్, ఫుట్బాల్ కోచ్ వలీ పాషా, విశ్వహిందూ పరిషత్ నగర ఉపాధ్యక్షుడు, ప్రముఖ కవి గంప ఉమాపతి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పీజీ గోల్డ్ మెడలిస్ట్ ఆఫ్రోజ్, అండర్14 క్రికెటర్ ఎక్రాం, కిక్ బాక్సింగ్ క్రీడాకారుడు సమియుల్లా, బెస్ట్ కార్పొరేటర్ గా సయ్యద్ బర్కత్ అలీ, అంతర్జాతీయ వీల్ చైర్ క్రికెట్ క్రీడాకారుడు మహమ్మద్ ఫరూక్ లను ఆత్మీయంగా సత్కరించారు. సాహితీ గౌతమి బాధ్యుడు, ఎస్ఆర్ఆర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ గంద్ర లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రపంచలో ఎక్కడికి వెళ్లినా మనం భారతీయులమని గర్వంగా చెప్పుకుంటామని, కుల మత, లింగ, వర్గ విబేధాలు లేని నవ భారతాన్ని నిర్మించుకోవలన్నారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో ఎందరో ముస్లిం వీరులు, అమరులయ్యారని, నాడు హిందూ, ముస్లిం అందరూ కలిసి సమిష్టిగా బ్రిటిష్ వారిపై పోరాటం, ఉద్యమం చేస్తేనే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని చెప్పారు. స్వాతంత్ర్యం ఏ ఒక్కరి వల్ల రాలేదన్నారు. ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చాక దేశంలో పేదరికం పెరిగిపోయిందని, నిత్యావసర సరుకుల ధరలు మండిపోతున్నాయని, దేశాన్ని కొల్లగొట్టిన ఆర్థిక నేరగాళ్లకు మోదీ 10 లక్షల కోట్ల రూపాయలను మాఫీ చేశారని, పాల ఉత్పత్తులను సైతం వదలకుండా, సామాన్య ప్రజలకు గ్యాస్, పెట్రోల్, డీజిల్ ను గుది బండగా మార్చారని, ఇక మార్చాల్సింది సోషల్ మీడియా డిపిలను కాదని, మోదీని మార్చాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. హిందూ, ముస్లింల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టి బిజెపి పబ్బం గడుపుకుంటోందని ఆరోపించారు. ఈకార్యక్రమంలో మాజి డిప్యూటీ మేయర్ మహమ్మద్ అబ్బాస్ సమి ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ జాయింట్ సెక్రెటరీ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాదిరి యూసుఫ్ కార్పొరేటర్లు ఫిరోజ్ అఖీల్, శర్ఫుద్దీన్, ఆతిన, అలిబాబా, అజర్ దబీర్, ఖమరుద్దీన్, సాజిద్ బాండ్, అన్నేమల్ల సురేశ్, షాకిర్ నహేది, ఆయుబ్ బా జమాల్, ఎంఐఎం డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, 200 మంది ముస్లిం లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రెండు రోజులపాటు భారీ వర్షాలు

హైదరాబాద్, ఆగష్టు 15: ఉత్తర బంగాళా ఖాతం పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన అల్పపీడనం వాయు గుండంగా మారింది. దీంతో తెలంగాణ వ్యాప్తంగా రెండు రోజులపాటు తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయని, పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడవచ్చని హైదరాబాద్ వాతావరణశాఖ తెలిపింది. తెలంగాణ వ్యాప్తంగా నిన్న (ఆదివారం) తెల్లవారు నుంచే మోస్తారు వర్షాలు కురుస్తున్నాయి. ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా చిరు జల్లులు పడుతుండడంతో ప్రజలు తడిసి ముద్దయ్యారు. రానున్న మూడు రోజులపాటు ఇదే పరిస్థితి కొనసాగుతుందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉత్తర బంగాళాఖాతంలో ఉన్న తీవ్ర అల్పపీడనం ఆదివారం ఉదయం 8.30గంటల కు వాయిగుండంగా బలపడిందని వాతావరణశాఖ పేర్కొంది. ఇది వాయువ్య బంగాళాఖాతం పరిసర ప్రాంతాల్లోని పశ్చి మబెంగాల్, ఉత్తర ఒడిశా ప్రాంతంలో కేంద్రీకృతమై ఉందని, ఈ వాయిగుండం వచ్చే 12 గంటల్లో పశ్చిమ వాయువ్య దిశగా కదిలి పశ్చిమబెంగాల్ ఉత్తర ఒడిశా సమిపంలో తీరం దాటే అవకాశం ఉందని పేర్కొంది. ఈ వాయుగుండంతో ఒడి శాలో కుంభవృష్టి కురుస్తోంది. గొట్టా బ్యారేజీ నిండిపోవడం తో 32గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు.

# రియల్ ఎస్టేట్ బిజినెస్ పేరుతో ఘరానా మోసం..ఇద్దరు అరెస్ట్



యాదాద్రి భువనగిరి, ఆగష్టు 15: రియల్ ఎస్టేట్ బిజినెస్ పేరుతో ప్రజల వద్ద డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు అన్నదమ్ములను పోలీసులు అరెస్ట్ చేసి చేశారు.

ఈ మేరకు ఏసీపీ వెంకట్ రెడ్డి మీడియాకు వివరాలను వెల్లడించారు. భువనగిరి పట్టణానికి చెందన అన్నదమ్ములు సయ్యద్ సైఫ్, సయ్యద్ సమీర్ తమ వద్ద పెట్టుబడులు పెడితే.. తక్కువ సమయంలోనే అధిక లాభాలు పొందవచ్చని ప్రజలను నమ్మించి పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడ్డారన్నారు.

కాగా, ఎలాంటి బిజినెస్ చేయకుండా తమ సొంత లాభాలకు డబ్బులు వాడుకున్నారన్నారు. నిందితుల వద్ద నుంచి రూ.80 లక్షల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుల వద్ద నుంచి భూములకు సంబంధించిన డాక్యుమెంట్లు, 29 తులాల బంగారం, రెండు మారుతి కార్లు, నాలుగు యాక్టివ్ ద్విచక్ర వాహనాలు,కెటిఎమ్ బైక్,రెండు మొబైల్ ఫోన్లు, ఒక ల్యాప్ టాప్, ఒక కంప్యూటర్‌ను స్వాధీనం చేసుకున్నామని ఏసీపీ తెలిపారు.ఇప్పటి వరకు 24 మంది ఫిర్యాదు చేశారని, ఐదు నుంచి ఆరు కోట్ల వరకు ప్రజల నుంచి వసూలు చేసినట్లు విచారణలో తెలిసిందన్నారు. ఎవరు మాయమాటలు నమ్మి మోసపోవద్దని ఏసీపీ సూచించారు.

# అరణ్య భవన్‌లో ఘనంగా స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు

హైదరాబాద్, ఆగష్టు 15: దేశ స్వతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొనే అవకాశం రావటం గొప్ప అదృష్టమని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి (పీసీసీఎఫ్), హెడ్ ఆఫ్ ఫారెస్ట్ ఫోర్స్ (హెచ్ఓఓఎఫ్) ఆర్.ఎం. డోబ్రియల్ అన్నారు.అటవీ శాఖ ప్రధాన కార్యాలయం అరణ్య భవన్‌లో స్వతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. పీసీసీఎఫ్ తో పాటు, సీనియర్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పెద్దఎత్తున పాల్గొని అమరవీరులకు నివాళి అర్పించటంతో పాటు, జెండా వందనంలో పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి అటవీ శాఖకు సముచిత స్థానం దక్కుతోందని, ప్రభుత్వం పర్యావరణ రక్షణకు అధిక ప్రాధాన్యతను ఇస్తోందని పీసీసీఎఫ్ గుర్తు చేశారు. దీనిని శాఖలో పనిచేస్తున్న ప్రతీ ఒక్కరూ గుర్తు పెట్టుకుని నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. విధి నిర్వహణలో మంచి ప్రతిభ చూపిన ఉద్యోగులకు పురస్కారాలను సీనియర్ అధికారులు చేతుల మీదుగా అందించారు.

# సిద్దిపేట జిల్లా ప్రాజెక్ట్ ల ఖిల్లా : మంత్రి హరీష్ రావు



మెదక్, ఆగష్టు 15: నేటినిజం ప్రతినిధి):70 ఏండ్లలో సాధించని అభివృద్ధిని ఏనిమిదేండ్లలో తెలంగాణ సాధించిందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవాల వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో వ్యవసాయం పండుగగా మారిందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రైతులకు రైతు బంధు, బీమా ఇస్తున్నాం. సిద్దిపేట జిల్లాలో ఐదు వేల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేపట్టామన్నారు. నంగునూర్ మండలం రూ.300 కోట్లతో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందని ఆయన తెలిపారు.

సిద్దిపేట జిల్లా ప్రాజెక్ట్ ల ఖిల్లాగా మారిందన్నారు. కరువు నుండి కల్పతురువు జిల్లాగా మార్చుకున్నామన్నారు.

కాళేశ్వరం నీళ్లు రావడంతో, రైతులకు కన్నీళ్లు పోయాయి. నాటి భగీరథుడే.. నేటి చంద్రశేఖరుడు అన్నారు. పేదలకు కార్పొరేట్ హాస్పిటల్స్ మాదిరిగానే, ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్యం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో పల్లెలు,ప ట్టణాలుగా మారుతున్నాయి.

దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా దళితుల ప్రగతికి దళిత బంధు ఇస్తున్నాం. నిరుపేదలకు నిలువెత్తు నిదర్శం డబుల్ బెడ్రూం ఇండ్లు అని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, పోలీస్ కమిషనర్ శ్వేత, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య వీరుల త్యాగాలను స్మరించుకుందాం : మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్, ఆగష్టు 15: స్వాతంత్ర్య వీరుల త్యాగాలను స్మరించుకుందామని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు.

76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్మల్ జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ స్టేడియంలో మంత్రి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగం వలన మనకు స్వాతంత్రం వచ్చిందని, అమర వీరుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు.

వజ్రోత్సవాలను 15 రోజుల పాటు పండుగ వాతావరణం తలపించేలా నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావంతో నిర్మల్ జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నదని చెప్పడానికి గర్విస్తున్నాను.

ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉంచేందుకు అహర్నిశలు శ్రమిద్దామన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ కె. విజయలక్ష్మి రెడ్డి, కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారుఖీ, ఎస్పీ ప్రవీణ్ కుమార్, ఏఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్లు హేమంత్ బోర్కడే, రాంబాబు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.